మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

వైకుంఠ ధామంలో వరినాట్లు..



వైకుంఠ ధామాన్ని ఆక్రమించుకుని చదును చేస్తున్న దృశ్యం

మక్తల్,జూన్ 30 ప్రభాతవార్త : వైకుంఠధామం కోసం కేటాయించిన భూములను ఆక్రమించుకోవడమే కాకుండా శవాలను పాతిపెట్టిన చోట ఏకంగా వరినాట్లు కూడా వేస్తున్న ఘటన మక్తల్ మండలంలోని పంచదేవ్‌పహాడ్‌లో ఆదివారం వెలుగులోకి వచ్చింది. గ్రామ సమీపంలోని కృష్ణానది నుంచి జూరాల ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌ను తరలించేందుకు గాను గతంలో ఇరిగేషన్‌శాఖ ఆధ్వర్యంలో భూసేకరణ చేపట్టి, కాలువను తవ్వారు. గత పదేళ్లుగా ఈ కాలువ ద్వారా చిన్న గోప్లాపూర్ పంప్ హౌస్‌కు సాగునీటిని తరలించి, అక్కడి నుంచి భూత్పూర్, సంగంబండ జలాశయాలు నింపుతున్నారు. అయితే పంచదేవ్ పహాడ్ సమీపంలో కాలువ నిర్మాణం కోసం ఇరిగేషన్ శాఖ సేకరించిన భూమిలో కొంత భాగాన్ని వైకుంఠధామం నిర్మాణం కోసం కేటాయించారు. దీంతో ఇక్కడ వైకుంఠధామం నిర్మాణం చేపట్టి, గత కొంతకాలంగా శవాలను ఖననం చేశారు. అయిత పక్క పొలానికి చెందిన రైతు ఇటీవల వైకుంఠధామం కోసం కేటాయించిన భూములను ఆక్రమించుకుని, చదును చేయగా, గ్రామస్తులు అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే ఆదివారం సదరు రైతు శవాన్ని పాతిపెట్టిన చోట ఏకంగా వరినాట్లు వేయగా గ్రామస్తులు అభ్యంతరం తెలిపారు. అయినప్పటికి ఏ మాత్రం ఖాతరు చేయకుండా అలాగే వరినాట్లు వేయడంతో విస్తుపోవడం గ్రామస్తుల వంతైంది. ఈ ఘటనపై అధికారులు విచారణ చేపట్టి, వైకుంఠధామ కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం..

అలంపూర్ టు హైదరాబాద్ పాదయాత్ర చేపట్టిన

పర్యావరణ ప్రేమికుడు, స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్

పర్యావరణ ప్రేమికుడు, స్నేక్ సొసైటీ అధ్యక్షులు కృష్ణసాగర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

రాజాపూర్,జూన్ 30 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణ మన కర్తవ్యం అంటూ మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని పరిరక్షిద్దాం అనే కార్యక్రమంతో అలంపూర్ నుండి హైద్రాబాద్ వరకు పాదయాత్ర చేపట్టిన పర్యావరణ ప్రేమికుడు స్నేక్ సొసైటీ అధ్యక్షులు, వనపర్తి జిల్లాలో హోంగార్డుగా పని చేస్తున్న కృష్ణసాగర్ పాదయాత్ర ఆదివారం రాజాపూర్ మండల కేంద్రానికి చేరుకోవడంతో పాదయాత్రకు రాజాపూర్ మండల కేంద్రంలో ఘనస్వాగతం లభించింది. బిజెపి రాజాపూర్ మండల అధ్యక్షులు కావలి రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. అనంతరం రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కృష్ణసాగర్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు పర్యావరణ పరిరక్షణ ఒక కర్తవ్యంగా తీసుకోవాలని మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. అలాగే నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని కృష్ణసాగర్ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో హోడ్ కానిస్టేబుల్ ఆనంద్, నాయకులు కావలి రామకృష్ణ, బుగ్గయ్య, యాదగిరి, రమేష్, బాలకృష్ణ, బాల్‌రాజ్, పవన్, సంతోష్, శేఖర్, బుచ్చిబాబు, శ్యాంసుందర్, అన్వర్, రాము, శ్రీను, ఆర్మీ రమేష్, మల్లేష్, కార్తీక్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుతోనే భవిష్యత్తు

మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

గౌడ ఉద్యోగ, విశ్రాంత సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 30 ప్రభాతవార్త : విద్యుత్‌తోనే భవిష్యత్తు ఉంటుందని, బాగా చదివి ఉన్నత స్థానంలో నిలవాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ విద్యార్థులకు సూచించా రు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్యారడైజ్ కన్వెన్షన్ హాల్‌లో గౌడ ఉద్యోగులు, విశ్రాం త ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి, ఇంటర్మీడియట్, డ్రిపుల్ ఐటీ, నీట్‌లో ప్రతిభ సాధించిన గౌడ విద్యార్థులకు మాజీ మంత్రివర్యులు వి.శ్రీనివాస్‌గౌడ్ ప్రశంసా పత్రం, నగదు బహుమతి ఇచ్చి సన్మానించారు. అదే విధంగా పదోన్నతి పొందిన ఉద్యోగులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక అసమానతలు తొలగిపోవాలంటే కేవలం విద్యతోనే సాధ్యమవుతుందన్నారు. విద్యతోనే అన్నీ వస్తాయని ఉన్నతస్థాయి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ శాఖ మాజీ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, గ్రేట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్తూరు వెంకటస్వామిగౌడ్, సాయిలుగౌడ్, రాష్ట్ర గౌడ హాస్టల్ అధ్యక్షుడు చక్రవర్తిగౌడ్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, వెంకటయ్యగౌడ్, మధుబాబుగౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసా పత్రాలు నగదు అందజేస్తున్న దృశ్యం

భక్తి శ్రద్ధలతో వార్షిక బ్రహ్మోత్సవాలు..

బిజినపల్లి,జూన్ 30 ప్రభాతవార్త : శ్రీ ఆనందగి రి గోదా సమేత లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రెండో వార్షికోత్స వ బ్రహ్మోత్స వాలు ఆదివారం భక్తిశ్ర ద్ధల మధ్య కొనసాగాయి. వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణ మధ్య వేదపారాయణం, ప్రబం ధ పారాయణం, ధ్వజారోహణం, సుదర్శనహో మం, సాయంత్రం విష్ణు సహస్రనామ పారా యణం, భేరిపూజ దేవత ఆహ్వానం ద్వదషారా ధన, హోమం, బలిహరణం నిర్వహించారు. గరుడ వాహనసేవ ఎదుర్కోళ్లు, ఏకపాత్రాభిన యం కార్యక్రమాలు నిర్వహించారు. వార్షిక బ్రహ్మోత్స వాల్లో ఆలయ కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

సుదర్శన హోమంలో పాల్గొన్న భక్తులు



- ప్రత్యేక పోర్టల్ ద్వారా అమలుకు చర్యలు
- జీరో బిల్లులు అందజేయనున్న విద్యుత్ శాఖ
- ఉమ్మడి జిల్లాలో 4వేలకు పైగా పాఠశాలలకు లబ్ధి
- ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల పేరుతో మౌలిక వసతుల కల్పన

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త: సర్కారు బడు ల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం నడుం బిగించిం ది. పాఠశాల విద్య నుంచి యూనివర్సిటీల్లో వీసీల నియామకం వరకు అన్ని అంశాల్లో ప్రత్యేక కార్యాచరణతో ముందుకుసాగు

తున్నది. ఉపాధ్యాయుల నియామకాలకు సంబంధించి కూడా ఇప్పటికే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రెండు యూనిఫాంలు అందజేయడం తోపాటు మధ్యాహ్న భోజనం అందజేసి డ్రాప్ అవుట్స్‌ను నియంత్రిస్తున్నది. ఇప్పటికే పాఠ్య పుస్తకాల పంపిణీతోపాటు రాత పుస్తకాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నది. దీంతోపాటు ఉచిత విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకుంటున్నది.

(ఉమ్మడి జిల్లాలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు)

జిల్లా	పాఠశాలలు
మహబూబ్‌నగర్	1161
నాగర్‌కర్నూల్	1092
జోగులాంబ	592
వనపర్తి	692
నారాయణపేట	650

ఉమ్మడి జిల్లాలో సుమారు 4వేల100 - మిగతా3లో..

పశువైద్యశాలలో అవినీతి

పట్టించుకోని అధికారులు..

గద్వాల ప్రతినిధి జూన్ 30 ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ప్రాంతీయ పశువైద్యశాల కార్యాలయంలో కింది స్థాయి అధికారులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని రైతులు, ప్రజలు ఆరోపిస్తున్నారు. కిందిస్తాయి అధికారులు చేస్తున్న అవినీతి, అక్రమాలు పై స్థాయి అధికారులకు తలనొప్పులు తెచ్చి పెడుతున్నాయని సమాచారం. జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల ప్రాంతీయ పశు వైద్యశాలలో డాక్టర్ తర్వాతి స్థానంలో ఉన్నటువంటి వీటర్నరీ అసిస్టెంట్ అయిన ఒక అధికారి డాక్టర్‌గా చలామణి అవుతూ వచ్చిన రైతులు నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రైతులు ప్రభుత్వ ప్రాంతీయ పశు వైద్యశాల వ్యాక్సిన్ వేయించుకోవడానికి వస్తే ఇటువంటి డిహెచ్ పిపిఐ వ్యాక్సిన్ మా శాఖ వారు సరఫరా చేయడం లేదని మీకు కావాలంటే హైదరాబాదులో దొరుకుతాయని, డబ్బులు ఇస్తే తెప్పిస్తాను అని డబ్బులు వాసులు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది. ఎక్కడ దొరకవు ఇదే హైదరాబాద్‌లో దొరికితే నా సొంత డబ్బులతో నేను తెప్పిస్తున్నాను 700 రూపాయలు ఇస్తేనే వ్యాక్సినేషన్ చేస్తానని చెబుతున్నారని రైతులు, కుక్కలు పెంచే వారు అంటున్నారు. బాజాప్తగా డబ్బులు తీసుకుంటున్నారని రైతులు తెలుపుతున్నారు. ఒక రైతు నుండి డాగ్ వైద్యం కొరకు వస్తే 700 రూపాయలు ప్రభుత్వ ప్రాంతీయ పశు వైద్య కేంద్రంలో విధులు నిర్వహించే ఉద్యోగి వసూలు చేసినట్లు సమాచారం. దౌదర్‌పల్లి ప్రాంతానికి చెందిన ఘన అనే రైతు వద్ద 700 లు తీసుకుని కుక్కకు వ్యాక్సిన్ వేసినట్లు ప్రచారం జరుగుతుంది. డబ్బులు ముక్కు పిండి వసూలు చేయడంతో అతను తీవ్ర ఆవేదన చెందాడని పలువురు అంటున్నారు. ఈ అధికారి హైదరాబాదులో ఒక ఏజేన్సీ నుండి డిహెచ్‌పిపిఐ వ్యాక్సిన్ తను ఒక డాక్టర్ని అనే తనకు కీర్తి మెడికల్ స్టోర్ ఉందని వ్యాక్సిన్ మందులు ఇవ్వాలని దొడ్డిదారిన ఇది తెప్పించుకుంటూ, వాటిని రైతులకు ఈ వ్యాక్సిన్ తొమ్మిది రకాల వ్యాదులకు పనిచేస్తుందని ఒకటి 700 రూపాయలకు ప్రభుత్వ ఆఫీసులో వ్యాక్సిన్ చేసి డబ్బులు వసూలు

గద్వాల జిల్లా కేంద్రంలో ప్రాంతీయ పశు వైద్యశాల

చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఇదేమని అడిగితే ఏడికి, జెడికి తెలుసు అని ఆ అధికారి సమాధానం ఇస్తున్నట్లు సమాచారం. డ్రగ్ ఇన్స్పెక్టర్ సర్టిఫికెట్ ఉందా, లేకుంటే డాక్టర్ చెప్పాడా, అని అడుగుతే అంత మా ఏడికి, జెడికి తెలుసు అని వివరిస్తున్నట్లు రైతులు అంటున్నారు. పశు వైద్యశాల ఎదుట ఉన్న వెటర్నరీ మెడికల్ సంప్రదిస్తే మేము ఎలాంటి వ్యాక్సిన్ కు ఆర్డర్ ఇవ్వలేదని మా మెడికల్ పై ఎవరైతే ఆర్డర్ బుక్ చేసుకున్నారో వాళ్లపై డ్రగ్ ఇన్స్పెక్టర్ కంప్లీట్ చేశామని వారు తెలిపారు. ఈ ఆర్డర్ దొంగ చాటున బుక్ చేసుకున్న వారు మాకు ఎలాంటి సంబంధం లేదని, ఈ వ్యాక్సిన్ కీర్తి మెడికల్ పేరు మీద చేసినచో వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని డ్రగ్ ఇన్స్పెక్టర్ కోరినట్లు వారు తెలిపారు. చర్యలు తీసుకోవాలని, డ్రగ్ ఇన్స్పెక్టర్ కోరినట్లు వారు తెలిపారు. చర్యలు తీసుకోవలసిన ఉన్నతాధికారులు తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. అని రైతులు అంటున్నారు. సంవత్సరం నుండి ఈ దోపిడి ఇలానే కొనసాగుతుందని, దీని చాటున మరెన్నో కొనసాగుతున్నా ఏ అధికారి రైతుల, ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

మక్తల్‌లో ఖోఖో ర్యాలీ..

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మక్తల్,జూన్ 30 ప్రభాతవార్త : జాతీయ, అంతర్జాతీయ ఖోఖో దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆదివారం ఏకలవ్య స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మక్తకన పట్టణంలో మిని స్టేడియం గ్రౌండ్ నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు. 100 మంది బాలబాలికలు జాతీయ జెండాలను చేతబూని ఖోఖో ఆటను ఆడండి, ఆరోగ్యంగా ఉండండి, ఆరోగ్యమే మహాభాగ్యం, భారత్ మాతాకీ జై, వందేమాతరం అంటూ నినాదాలు ఇస్తూ పురవీధుల గుండా ఖోఖో క్రీడను ప్రజల్లో అవగాహన కల్పించుటకు ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి ప్రారంభించారు. ఈ ర్యాలీలో జిల్లా డివైఎస్ఓ వెంకటేష్‌శెట్టి ప్రారంభించారు. ఈ ర్యాలీలో అధ్యక్షుడు విశ్రాంత పీఈటి బి.గోపాలం, ఎన్ఐఎస్ ఖోఖో కోచ్ పిడి బి.రూప, పీఈటీలు అమ్రేష్, దామోదర్, రమేష్ 100 మంది క్రీడాకారులు, బాలబాలికలు పాల్గొన్నారు. అనంతరం స్టేడియం గ్రౌండ్‌లో జరిగిన సమావేశంలో జాతీయ స్థాయిలో ఖోఖో క్రీడల్లో పాల్గొని ప్రశంసా పత్రాలు పొందిన 26 మంది క్రీడాకారులను, క్రీడాకారిణులను శాలువా, మెమెంటో అందజేసి ఘనంగా సన్మానించారు. సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ మక్తల్‌లో ఆటలు అంటే గోపాలం సార్ గోపాలం సార్ అంటే ఆటలు అనే విధంగా పేరు గాంచారన్నారు. ఆయన జీవితాంతం క్రీడల కొరకు చాలా కృషి చేస్తున్నారని, ఆయనకు మనస్ఫూర్తిగా తెలియజేస్తున్నామని వారు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సన్మాన కార్యక్రమంలో మహబూబ్‌నగర్ నిర్వహణ కార్యదర్శి పిడి బాలరాజయ్య, యు. శ్రీనివాసులు, సాయినాథ్, వెంకటప్ప,వెంకటేష్, బాలరాజు, బి. రూప, దీప, శిల్పా, పుష్ప, సౌమ్య, స్వరూప, బాబు, అమ్రేష్, దామోదర్, వెంకటేష్, శ్రావణి, ప్రవంతి, 100 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

తిరుచ్చివాహనంపై ఊరేగిన

వెంకటేశ్వరస్వామివారు..

- మన్యంకొండలో దక్షిణకట్ట వరకు ఘనంగా సేవ
- అలంకరణలో శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి దర్శనం

దేవరకద్ర,జూన్ 30 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యం కొండ శ్రీ లక్ష్మీవెంకటే శ్వరస్వామి దేవస్థానం లో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చి సేవ పూజ కార్యక్ర మాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వా మివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవ స్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూదేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను ధక్షిణకట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళీ గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

మన్యంకొండలో స్వామివారికి హారతి ఇస్తున్న మధుసూధన్‌కుమార్

అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..

మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శన మిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలం కరించారు.ఈసందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యం కొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థా నం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలక మం డలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్, నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

సిసి రోడ్డుకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే

మక్తల్ టౌన్,జూన్ 30 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం ఉట్కూర్ మండలం సమస్తాపూర్ నుండి ఇడ్లూర్ శంకర లింగేశ్వరస్వామి గుడి వరకు ఎంపిపి నిధుల క్రింద రూ. 15 లక్షల సిసి రోడ్డు పనులకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భూమిపూజ చేశారు. అంతకు ముందు ఇడ్లూర్ శంకరలింగేశ్వరస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మీనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిపి మణెమ్మ, నాయకులు విఘ్నేష్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, రవికుమార్, అశోక్, ఎల్లప్ప, నాగరాజు, సమృద్ధి, రవి పాల్గొన్నారు.

నేడు మక్తల్‌లో ఉచిత కంటి వైద్య శిబిరం

మక్తల్,జూన్ 30 ప్రభాతవార్త : లయన్స్ మక్తల్ క్లబ్ ఆధ్వర్యంలో నేడు పట్టణంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని క్లబ్ అధ్యక్షుడు అంబదాస్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విజన్ చైర్మన్ లయన్ అనుగొండ శ్రీనివాసులు, పాలమూరు రాంరెడ్డి కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కంటి శిబిరంలో 50 ఏళ్ల పైబడిన వారు, కంటి సమస్యలతో బాధపడేవారు పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసపత్రి ఎదురుగా ఉన్న లయన్స్ క్లబ్ భవనానికి రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో ఉదయం 9 గం.ల వరకు రావాలని సూచించారు. మక్తల్ పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని కోరారు.

108 మేనేజర్‌కీ ఘనంగా సన్మానం

గద్వాల ప్రతినిధి జూన్ 30 ప్రభాతవార్త : పాత డీఎం హెచ్ ఓ ఆఫీస్ యందు 108 లో నాలుగు సంవత్సరాలుగా డిస్టిక్ మేనేజర్ గా విధులు నిర్వర్తిస్తున్న సి రాఘవేంద్ర కు ఘనంగా సన్మానం చేశారు .గద్వాల నుండి నారాయణపేట డిస్టిక్ మేనేజర్ గా బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా 108,102,1962 ఎఫ్ హెచ్ ఎస్ అంబులెన్స్ సర్వీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులందరూ రాఘవేంద్ర కు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసి పూలదండలతో, శాలువాలతో సత్కరించారు. ఆయన పని విధానం పై కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగా డి. రత్నమయ్య బాధ్యతలు తీసుకున్నాడు. ఈ సందర్భంగా డిస్టిక్ మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్న రత్నమయ్య మాట్లాడుతూ జవాబు దాగీతవంగా ఉద్యోగులు ఉండవలసిందిగా మాట్లాడడం జరిగింది. గద్వాల్ జిల్లా ప్రజలను అత్యవసర పరిస్థితుల్లో 108 కు కాల్ చేసి సేవలను వినియోగించుకోవాల్సిందిగా కోరాడు.

సాయి చందు మరణం తెలంగాణకు తీరని లోటు

అమరచింత జూన్ 30 ప్రభాతవార్త : తెలంగాణ ఉద్యమ కెరటం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని మున్సిపల్ చైర్పర్సన్ మంగమ్మ అన్నారు. తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ స్వర్గీయ సాయిచంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం అమరచింత మున్సిపల్ కేంద్రంలో వారి స్వగృహంలో సాయి చందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై తన కళారూపాల ద్వారా నాలుగు కోట్ల ప్రజలను ఏకతాటిపైకి తెచ్చిన స్వరాష్ట్ర సాధన ఏర్పాటులో కీలక పాత్ర పహించిన వ్యక్తి సాయిచంద్ అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి, రాజేందర్ సింగ్, ఆత్మకూర్ మాజీ మార్కెట్ నాగభూషణం గౌడ్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజు, సిపిఎం నాయకులు రాజు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు ప్రసాద్, సాయిచంద్ తండ్రి వెంకట్ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెనీడ్డికి సన్మానం

మక్తల్‌టౌన్,జూన్ 30 ప్రభాతవార్త : ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి నివాసంలో ఘనంగా సన్మానించారు. మక్తల్ పరిధిలో ఉన్న ఏడు మండలాల, జడ్పీటిసిలు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, చైర్మన్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. టిఆర్ఎస్ పార్టీ బలోపేతం అవుతుందని ఎలాంటి నిరాశకు గురి కాకుండా పార్టీని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తానని నా వంతుగా కార్యకర్తలకు, పార్టీకి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నాకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలో ఉండా కూడా ప్రజా ప్రతినిధులందరూ కూడా నాకు ఓటువేసి గెలిపించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మీ నమ్మకాన్ని నేను ఎప్పుడు కూడా శిరసా వహిస్తానని రాబోయే రోజుల్లో అన్ని విదాలుగా సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.

బాధిత కుటంబానికి ఆర్థికసాయం

కొత్తకోట జూన్ 30 ప్రభాతవార్త : కొత్తకోట మండలంలోని మిరాసిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి వెంకటయ్య అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్‌రెడ్డి వెంకటయ్య మృతి పట్ల చింతిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే సూచన మేరకు కాంగ్రెస్ నాయకులు 5 వేలు ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లేపాగు ప్రశాంత్, మండల అధ్యక్షుడు నాగరపు బీచుపల్లి, చర్లపల్లి మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, నీల వర్ధన్ రెడ్డి, సాయి రెడ్డి, కిరణ్ కుమార్ పాల్గొన్న ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబాన్ని పరామర్శించారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కొత్తకోట జూన్ 30 ప్రభాతవార్త : కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాలో 1987-88 సంవత్సర 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల బృందం ఆదివారం కొత్తకోటలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. 35 సంవత్సరాల తరువాత కొత్తకోటలో అందరూ కలిసి పోయి ఆనందంగా గడిపారు. గత స్మృతులను నెమరువేసుకుంటూ, ఒకరి క్షేమాలు ఒకరు తెలుసు కొంటూ వివిధ సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని అమితానందం పోందారు. పూర్వ ఫోటోల ప్రదర్శన వీడియో ప్రదర్శన ద్వారా పాత జ్ఞాపకాలను అందరూ తిరిగి పొందడంతో అందరూ చాలా ఉద్వేగానికి లోనయ్యారు. అనంతరం ఉపన్యాసం ఇచ్చారు. ఈ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులకు మెమంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగిరెడ్డి, శేఖర్ గౌడ్, ప్రసాద్, కృష్ణారెడ్డి,గఫర్, రాములు యాదవ్ , వేణు, వెంకటయ్య, విశ్వమోహన చారి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డైట్‌తో సంపూర్ణ ఆరోగ్యం..

కృత్రిమ ఆహార అలవాట్లు వదిలి.. ప్రకృతి ఆహారంవైపు మళ్లాలి మీమాంస చైర్మన్ డా. శివకుమార్

హాజరైన ప్రజలు నిరుద్యోగ యువకులు

తెల్కపల్లి, జూన్ 30 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరూ కృత్రిమ ఆహారం అలవాట్లు వదిలి ప్రకృతి ఆహారం వైపు మళ్లాలని దాంతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని మీమాంస స్పిరిచ్యువల్, న్యాచురల్ రిసార్ట్ మేనేజింగ్ చైర్మన్, నిర్వాహకులు డా.శివకుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి గ్రామంలో సమీపంలోని రిసార్ట్‌లో నిరుద్యోగ యువకులకు, ప్రజలకు ప్రకృతి హారంతో రోగాల నివారణ, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు అనే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వ్యక్తి నిత్య జీవితంలో ఆహారపు అలవాట్లు మారిపోయి ఎటువంటి పనులు చేయకుండా ప్రకృతి వైపు ఆలోచించకుడా యాంత్రీకరణ పద్ధతిలో ప్రాచాత్య సంస్కృతికి అలవాటు పడి రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని రూపుమాపేందుకు ప్రాకృతిక ఆహారపు అలవాట్ల వైపుకు మళ్లించేందుకు ప్రజలను చైతన్యం చేసేందుకు ఉచితంగా ఆరోగ్య నియమాలను, ప్రకృతిక ఆహారం అందించి సాధ్యమైనంత వరకు తమవంతు సహకారాన్ని మీమాంస ద్వారా అందిస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో మీమాంస నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

విలేరుల సమావేశంలో మాట్లాడుతున్న డా. శివకుమార్

మన వార్డు.. మన శుభ్రత.. మన ఆరోగ్యం..

18 వ వార్డులో స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలు మొదలుపెట్టిన టెంకాయల చంటి

18 వ వార్డులో క్లీన్ ,గ్రీన్ కార్యక్రమాలు

గద్వాల ప్రతినిధి ,జూన్ 30 ,ప్రభాతవార్త : ప్రతి ఆదివారం కాలనీ వాసుల సహకారంతో ప్రత్యేకంగా సమయం కేటాయించి క్లీన్ అండ్ గ్రీవ్ కార్యక్రమానికి టెంకాయల చంటి శ్రీకారం చుట్టారు గద్వాల పురపాలక సంఘం పరిధిలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీ 18 వ వార్డులో మన వార్డు మన శుభ్రత మన ఆరోగ్యం కార్యక్రమం ద్వారా స్వచ్ఛందంగా స్వయంగా సేవా కార్యక్రమాలు టెంకాయల చంటి మొదలు పెట్టారు .గత పది రోజుల క్రిందట కాలనీలో డ్రైనేజ్ పడిపోవడంతో సొంత ఖర్చులతో రిపేర్ చేయించడం జరిగింది

18 వ వార్డులో క్లీన్ ,గ్రీన్ కార్యక్రమాలు చేపట్టిన టెంకాయల చంటి

ఆదివారం రోజు ఉదయం 18 వ వార్డులో అపరిశుభ్రంగా ఉన్న చోట జెసిబి సహాయంతో టెంకాయలు చంటి సొంత ఖర్చులతో క్లీన్ చేయించారు ముందు ,ముందు కూడా కాలనీలో సేవా కార్యక్రమాలు చేయడంతో ముందు ఉంటానని ,ప్రతి ఆదివారం కాలనీవాసుల సహకారంతో కాలనీలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చెపడతాను అన్నారు. సొంత ఖర్చులతో 18 వ వార్డులో అపరిశుభ్రంగా ఉన్న చోట శుభ్రం చేయిస్తున్న టెంకాయల చంటికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రధాని మోదీ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన రామచంద్ర రెడ్డి

మన్ కీ బాత్ కార్యక్రమం తిలకిస్తున్న బిజెపి నాయకులు

గద్వాల ప్రతినిధి జూన్ 30 ప్రభాతవార్త : గద్వాల పట్టణంలోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం డీకే బంగ్లాలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 111వ మన్ కీ బాత్ కార్యక్రమం బిజెపి నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ. మన్ కీ బాత్ వల్ల దేశాల్లోని మారుమూల గ్రామాలలో జరుగుతున్న విశేషాలు మానవ అభివృద్ధి ఆలోచనలు బయటకు అందరికీ తెలియజేసే కార్యక్రమని అన్నారు. అందుకు కాశ్మీర్ లోని సన్నకారు రైతులు అక్కడ పంటలు వేసుకొని జీవనోపాధిగా వారందరు స్ఫూర్తిదాయకమని అన్నారు. కేరళ గిరిజన మహిళ చేతివృత్తుల గురించి మాట్లాగుతూ తమ్మాలి రంగం పురోగతిని అభివృద్ధి చెందాలని మోడీ అన్నారు. ఆకాశవాణి సంస్కృత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 50 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, అందరూ సంస్కృత భాషలో అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎగ్గొట్టి అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు పట్టణ అధ్యక్షులు బండల వెంకటరాములు ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసుందర్ ,డబ్బులేటి నరసింహ ,శ్రీను ,పాండు ,అశోకన రెడ్డి ,గీతారెడ్డి ,ఓంకార్ తదితరులు పాల్గొన్నారు .

చికిత్స పొందుతూ ఉపాధి కూలి మృతి...

పాన్‌గల్ జూన్ 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని తెల్లరాళ్ల పల్లి తండాకు చెందిన గిరిజన మహిళ ఉపాధి కూలీ తులమ్మ (60) ఆదివారం తెల్లవారుజామున మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు బాధితురాలు గత నాలుగు రోజుల కిందట ఉపాధి పనులకు వెళ్లి గత నాలుగు రోజుల క్రితం ప్రమాదవశాత్తు కింద పడడంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని మల్లారెడ్డి ఆసుపత్రి కి తరలించారు. నాలుగు రోజులుగా చికిత్స పొందుతున్న బాధితురాలిని పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యులు శనివారం స్వగ్రామానికి తరలించారు. ఆదివారం తెల్లవారుజామున మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపారు.బాధితురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి..ఉపాధి పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు కింద పడి గాయాలై చికిత్స పొందుతూ మృతి చెందిన ఉపాధి కూలీ తులసమ్మ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యానాయక్ తాజా మాజీ సర్పంచ్ శాంతమ్మలు డిమాండ్ చేశారు. ఆదివారం మృతి దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధితురాలి కుటుంబాన్ని వారు పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా గద్దిగూడెం నవీన్‌కుమార్

నియామక పత్రాన్ని అందుకుంటున్న నవీన్‌కుమార్

కోయిల్‌కొండ,జూన్ 30 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా కోయిల్‌కొండ మండల కేంద్రానికి చెందిన గద్దిగూడెం నవీన్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మహబూబ్‌నగర్ జిల్లా స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి కోయిల్‌కొండకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పార్టీలో చురుకైన పాత్ర పోషించి కాంగ్రెస్ పార్టీకి సేవలందించిన సందర్భంగా గద్దిగూడెం నవీన్‌ను జిల్లా నియామకపు పత్రాన్ని జారీ చేశారు. ఆదివారం నారాయణపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి శివకుమార్‌రెడ్డి చేతుల మీదుగా గద్దిగూడెం నవీన్‌కుమార్ నియామకపు పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా గద్దిగూడెం నవీన్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు జిల్లా కాంగ్రెస్ పార్టీ పెద్దలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ పొందిన ప్రధానోపాధ్యాయురాలికి శుభాకాంక్షలు...

మాజీ మన్సిపల్ వైస్ చైర్మన్.. సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపు నిచ్చిన వాకిటి శ్రీధర్

ఘనంగా సన్మానం చేస్తున్న మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్

వనపర్తి టౌన్ జూన్ 30 ప్రభాతవార్త : తెలుగువాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తే ఉద్యోగ విరమణ పొందిన అనురాధ ని వారి దంపతులు కుమారస్వామి ఘనంగా సన్మానించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ అ సందర్భంగా మాట్లాడుతూ అనురాధ వృత్తిలో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని ప్రధానోపాధ్యాయురాలుగా ఉండి ఒకటవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు సబ్జెక్టులు బోధన చేసేవారిని కొనియాడారు, అదేవిధంగా సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, వారు వారి జీవితంలో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యాయ నాయకులు శ్రీనివాసరావు, వరప్రసాదరావు, ప్రసాద్, మహానంది నాగన్న, చంద్రశేఖర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి...

మృతురాలి కుటుంబాన్ని పరామర్శిస్తున్న సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వెల్దండ, జూన్ 30 ప్రభాతవార్త:వెల్దండ మండల కేంద్రానికి చెందిన కూన కిష్టమ్మ శనివారం రాత్రి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర పుడ్ కమిషన్ చైర్మన్ గోళి శ్రీనివాస్‌రెడ్డిలు కూన కిష్టమ్మ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కూన కిష్టమ్మ కుమారులు కూన శ్రీనివాసులు, కూన స్కైలాబ్‌లను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌గౌడ్, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి, వెంకటయ్యగౌడ్, నిరంజన్, ఆనంద్, శేఖర్ ముదిరాజ్, చల్లా మధుసూదన్‌రెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి,రాజు, శ్రీను, ప్రసాద్, అశోక్‌తో పాటు తదితరులు ఉన్నారు.

కోయిల్‌సాగర్‌లో పెరుగుతున్న నీటిమట్టం

దేవరకద్ర,జూన్ 30 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది. జూరాల నుండి కృష్ణా జలాలను తరలిస్తుండటంతో ప్రాజెక్టులోకి నీరు వచ్చి చేరడం ప్రారంభమైంది.ప్రాజెక్టు నీటిమట్టం ఆదివారం సాయంత్రం నాటికి ప్రాజెక్టులో 15.8 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది.

పాన్‌గల్ మండల ఎస్.హెచ్.ఓగా కళ్యాణ్‌రావు బాధ్యతలు

పాన్‌గల్ జూన్ 30 ప్రభాతవార్త : పాన్‌గల్ మండల నూతన ఎస్.హెచ్.ఓ గా ఎం కళ్యాణ్ రావు ఆదివారం బాధ్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ బాధ్యతలు నిర్వహిస్తున్న వేణు వనపర్తి జిల్లా సిసిఎస్ కు బదిలీ కాగా ఆయన స్థానంలో నాగర్‌కర్నూల్ ఎస్.బి.ఎస్ఐ గా పని చేస్తున్న కళ్యాణ్ రావు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని శాంతిభద్రతల పరిరక్షణ కోసం కృషి చేస్తానని మండలంలోని ప్రతి ఒక్కరు విధిగా తమకు సహకరించాలని సూచించారు.

పదవి విరమణ పొందిన ఉపాధ్యాయునికి ఘనంగా సన్మానం

కో ఆప్షన్ నెంబర్ ఎస్ కె ఖైరున్ షఫీ

వనపర్తి ప్రతినిధి జూన్ 30 ప్రభాతవార్త : టీచర్స్ కాలనీ 26 వార్డుకు చెందిన కొండ కింద శేషిరెడ్డి ఉపాధాయుడు పాన్‌గల్ మండలం చింతకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు ఆదివారం నాడు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం సందర్భంగా వారికి వారి సతీమణి మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ ఎస్ కే ఖైరును షఫీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానం చేశారు. వారితో పాటు ఎమ్మెస్సార్ కోచింగ్ సెంటర్ నాగేశ్వర్ రెడ్డి సారు ఎల్ఐ సాయిరెడ్డి, సుస్మిత బుక్ సెంటర్ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాసులు శెట్టి...

అభినందనలు తెలిపిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి జూన్ 30 ప్రభాతవార్త : భారత బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు నూతన చైర్మన్‌గా తెలంగాణ వ్యక్తి ప్రస్తుత ఎస్బీఐ సీనియర్ మేనేజింగ్ డైరెక్టర్ గా ఉన్న చల్లా శ్రీనివాసులు శెట్టిని చైర్మన్‌గా ఆర్థిక సేవల సంస్థ బ్యూరో సిఫారస్ చేయడం సంతోషకర పరిణామం అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హర్షం ప్రకటించారు. జోగుళాంబ గద్వాల్ జిల్లాలోని మానవపాడు మండలంలోని పెద్ద పోతులపాడుకు చెందిన ఆయన ఎస్బీఐ చైర్మన్‌గా ఎన్నిక కానుండడం తెలంగాణకు, ఉమ్మడి పాలమూరు జిల్లాలకు గర్వకారణం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు శెట్టికి వ్యక్తిగతంగా మాజీ మంత్రి అభినందనలు తెలిపారు. చల్లా శ్రీనివాసులు శెట్టి స్పందిస్తూ నిరంజన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

చోరీ అయిన మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగించిన ఎస్ఐ...

బాధితులకు పోన్లు అందజేస్తున్న ఎస్ఐ మాధవరెడ్డి

కల్వకుర్తి, జూన్ 30 ప్రభాతవార్త:కల్వకుర్తి పట్టణంతో పాటు వివిధ ప్రాంతాల్లో చోరీకి గురైన పోన్లు పొగొట్టుకున్న 5 మంది బాధితులకు ఆదివారం ఎస్ఐ మాధవరెడ్డి అందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ పోన్లు చోరీకి గురైన బాధితుల ఫిర్యాదు మేరకు తమ సిబ్బంది ట్రేస్ చేసి 5 పోన్లను గుర్తించి పట్టుకున్నామని తెలిపారు. ఎవరైన పోన్లు చోరీకి గురైతే వారు వెంటనే సీఈఐఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. చోరీకి గురైన పోన్లను తిరిగి బాధితులకు అప్పగించడంతో ఎస్ఐకి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్ఐ హన్మంత్‌రెడ్డి, సిబ్బంది చిరంజీవి, నజీర్, శ్రీను, బాధితులు తదితరులు ఉన్నారు.

పట్టణ వీడియోగ్రఫీ నూతన కమిటీ ఎన్నిక

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 30 ప్రభాతవార్త : మహబూ బ్‌నగర్ పట్టణ ఫొటో, వీడియో గ్రఫీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నికలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికలలో భాగంగా రెండు ప్యానల్‌లు పోటీ చేయగా ఇందులో మొదటి ప్యానల్‌కు 199 ఓట్లు, రెండవ ప్యానల్‌కు 64 ఓట్లు వచ్చాయి. పట్టణ ప్రెసిడెంట్‌గా రామాంజనేయులు, సెక్రెటరీ రవికుమార్, ట్రెజరర్‌గా గోపాల్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పట్టణ ఎన్నికల కమిటి సభ్యులు లక్ష్మీనారాయణ, నరసప్ప, శివరాజ్, నుసరత్, రాఘవులు, జిల్లా అధ్యక్షులు గంజి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు ఆత్మీయ సన్మానం...

కల్వకుర్తి, జూన్ 30 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మిఫంక్షన్‌హాల్‌లో సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు ఆత్మీయ సన్మాన కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు మిషన్ భగీరథ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్నారు. ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా స్థానిక సంస్థ ల ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డికి నియోజకవర్గంలోని జిల్లా పరి షత్ సభ్యులు, జెడ్పీటీసీలు, మండల పరిషత్ అధ్యక్షులు, ఎం పీటీసీలకు జూలై 4తో పదవి కాలం ముగుస్తుందని, వారంద రికి ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహిస్తు న్నామని, ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఉప్పల వెంకటేష్ అభిమానులు తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

సీఎంను కలిసిన కల్వకుర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యులు

కల్వకుర్తి, జూన్ 30 ప్రభాతవార్త: కల్వకుర్తి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని మంజూరు చేసినందుకు కల్వకుర్తి మాజీ జెడ్పీటీసీ సభ్యులు సింగం బాలస్వామిగౌడ్ ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించి కల్వకుర్తి నియోజకవర్గానికి స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ మంజూరు చేసినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో సింగం నరేష్, వెంకటయ్య, మట్ట భాస్కర్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

త్వరలో గులాబీ పార్టీ ఖాళీ

ఫిరాయింపు పునాదులు కెసిఆర్ వేమండ్ల దేవన్న నాయుడు

కాంగ్రెస్ నాయకులు మలిదశ ఉద్యమకారులు

వనపర్తి ప్రతినిధి జూన్ 30 ప్రభాతవార్త : ఉమ్మడి పాలమూరు జిల్లా (బిఆర్ఎస్) కారు పార్టీ ఖాళీ అవుతుంది.. కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ నేతలు ఆసక్తిగా ఉన్నారు. అని సోమవారం కాంగ్రెస్ విలేకరులతో మలిదశ ఉద్యమకారులు మండ్ల దేవన్న నాయుడు మాట్లాడుతూ పోచారం శ్రీనివాస్ రెడ్డితో మొదలైందని. త్వరలో ఎమ్మెల్యేలు హస్తం గూటికి చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ ఉమ్మడి పాలమూరు జిల్లాలో నుంచి బిఆర్ఎస్ రెండు స్థానాలు గెలవడం జరిగింది. ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారంలో కెసిఆర్ తీరు వంద ఎలుకలు తిన్న పిల్లి తీర్థయాత్రలకు పోయినట్లుంది. కెసిఆర్ కు మతి కూడా తప్పింది. అసలు ఫిరాయింపులకు పునాదులు వేసింది. కేసీఆర్ కాదా ? తాజా ఫిరాయింపులతో, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023 గెలిచిన 39 స్థానాల నుండి బిఆర్ఎస్ బలం 32 కు పడిపోయిందని అన్నారు.కెసిఆర్ ఉమ్మడి పాలమూరు మంత్రుల విధానాలు కొంప ముంచాయని త్వరలో గులాబీ పార్టీ ఖాళీ అవుతుందని దేవన్న నాయుడు అన్ని అన్నారు.

రెండ్రోజులుగా మోస్తరు వర్షం..

- హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

- మహబూబ్‌నగర్‌లో 39మి.మీ. వర్షపాతం నమోదు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరులో రెండ్రోజులుగా ముసురు వర్షం కురుస్తున్నది. బంగాళాఖాతంలో ఏర్పడ్డ అల్పపీడనం వల్ల వర్షం కురుస్తున్నది. శని,ఆదివారం మోస్తరు వర్షం కురియడంతో అన్నదాతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు వేసిన రైతులు మొలకలు రావడంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి పాల మూరులోని ఐదు జిల్లాల్లో ముసురు వర్షం కురియడంతో పంటచేలకు మేలు చేకూరింది. మహ బూబ్‌నగర్‌లో అత్యధికంగా 39మి.మీ.వర్షపాతం నమోదు కాగా, దేవరకద్రలో 32.8మి.మీ., మూసాపేట, భూత్పూర్‌లో 23మి.మీ., వర్షపాతం కురిసింది. మహబూబ్‌నగర్, జడ్చర్లలోని పలు లోతట్టు కాలనీలు వర్షపు నీటితో నిండిపోయాయి. డ్రైనేజీలు నిండి రోడ్లపైకి మురగు చేర డంతో కాలనీవాసులు ఇబ్బందులు పడ్డారు. ఇదిలా ఉండగా వాయువ్య పశ్చిమ బంగాళాఖాతంలో అల్పపీడనం వల్ల రాన్ను వారంలో భారీ వర్షాలు కురియనున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.

పారిశుధ్య పనులు చేపట్టాలి

- మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని మహబూబ్‌నగర్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం మున్సి పాలిటీ పరిధిలోని 10వ వార్డులోని శ్రీరామకాలనీలోని పలు ప్రాంతాల డ్రైనేజీలను పరిశీలించారు. డ్రైనేజీ పనులను పరిశీలించి త్వరతిగతలిన పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం నేపథ్యంలో ఎక్కడ వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణాభివృద్ధే ధ్యేయంగా ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట కౌన్సిలర్ రాణిరాజు,కాలనీవాసులు, అధికారులు ఉన్నారు.

అధికారులు వర్సెస్ ప్రజాప్రతినిధులు..

- మహబూబ్‌నగర్ మున్సిపల్ క్రికెట్ పోటీలు

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 30, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ మున్సి పాలిటీ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. మున్సిపల్ అధికారులు.కౌన్సిలర్లకు మధ్య జరిగిన పోటీలను జాతీయ గీతంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆనంద్ గౌడ్ మాట్లాడుతూ నిత్యం హడవుడితో బిజీ బిజీగా గడుపుతున్న అధికారులు,ప్రజాప్రతినిధులకు ఇది ఒక ఆటవిడుపు అన్నారు. ఆటలతో ఆరోగ్యంతోపాటు ఆహ్లాదకరమైన స్నేహపూర్వకం వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఉద్యోగులు, కౌన్సిల్ సభ్యుల నడుమ స్నేహ పూర్వక సంబందాలు కొనసాగాలని ఆకాంక్షించారు. పోటీల్లో కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్కూళ్లకూ ఫ్రీ కరెంట్ ..!

మొదటి పేజీ తరువాయి భాగం..

పాఠశాలలకు పైగా ఉచిత విద్యుత్ సరఫరా కానున్నది. ఇందులో భాగంగా ప్రతి పాఠశాలకు తిరిగి నెల రోజుల్లో విద్యుత్ మీటర్ రీడింగ్ ఆధారంగా జీరో బిల్లులు అందజేయనున్నారు. అయితే ఇప్పటికే చాలా పాఠశాలల్లో డిజిటల్ తరగతులు ప్రారంభం కావడంతో విద్యుత్ తప్పనిసరి అవసరం ఉంటుంది. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల పేరుతో ఇప్పటికే పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించారు. పాఠశాలల్లో ఫ్యాన్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించారు. అయితే జీరో బిల్లులకు సంబంధించి పాఠశాలల నిర్వహణ నిధుల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే సకాలంలో నిధులు విడుదల చేయకపోవడంతో బిల్లులు పెండింగ్ ఉంటున్నాయి. పాఠశాలలకు ఉచిత విద్యుత్ అందజేసినప్పటికీ జీరో బిల్లులు అందజేయనున్నారు. ప్రతి నెలా మీటర్ రీడింగ్‌ను రికార్డు చేయనున్నారు. ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి ప్రత్యేక పోర్టల్ రూపొందించి పథకం అమలు చేయనున్నారు.

ఉచిత పుస్తకాలు..

1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు వర్క్ బుక్కులు, 6నుంచి 10వ తరగతి వరకు రాత పుస్తకాలు అందించనున్నారు. ఉమ్మడి జిల్లాలో కస్తూర్బాలు, గురుకులాలు, మోడల్ పాఠశాలలు, అర్బన్ పాఠశాలలు కలిపి 3వేల200కుపైగా ఉన్నాయి. ఇందులో సుమారు 3లక్షలకు పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి తరగతుల వారీగా ఒక్కో విద్యార్థికి 5నుంచి 11వరకు పుస్తకాలు అందించనున్నారు. ఇందులో భాగంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 5నుంచి పదో తరగతి విద్యార్థులకు 6 సుమారు 18లక్షల పుస్తకాలు అవసరం ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాకు 3,75,304 నోట్‌బుక్స్ అవసరం ఉండగా బుధవారం వరకు 1,90,000 పుస్తకాలు చేరుకున్నాయి. దీంతో ఆయా మండల కేంద్రాలకు నోట్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నారు. జిల్లాలో నోట్ బుక్స్ పంపిణీ ఏఎంవో దుంకుడు శ్రీనివాస్ పరిశీలిస్తున్నారు. ఇవే కాకుండా అమ్మ ఆదర్శ పాఠశాలతో పేరుతో సర్కారు బడుల్లో మౌలిక వసతుల కల్పనకు నడుం బిగించింది. కనీస అవసరాలైన టాయిలెట్, నీటి వసతి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నది.

మహబూబ్‌నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేల చొరవ..

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ఒక అడుగు ముందుకేసి పదో తరగతి విద్యార్థులకు మరింత సులువుగా పాఠ్యాంశాలు బోధపడాలని డిజిటల్ పుస్తకాలను పంపిణీ చేశారు. ప్రతి ప్రభుత్వ విద్యార్థి ఫస్ట్ క్లాస్‌లో ఉత్తీర్ణత సాధించాలనే మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని పదో తరగతి విద్యార్థులకు డిజిటల్ పుస్తకాలు పంపిణీకి శ్రీకారం చుట్టారు.

- జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి విద్యార్థికి ఉచితంగా తన సొంత డబ్బులతో షూస్ అందజేసేందుకు ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్‌రెడ్డి కార్యాచరణ ప్రారంభించారు. ఇందులో భాగంగా పాఠశాలలో విద్యార్థుల షూస్ సైజ్ వివరాలు సేకరిస్తున్నారు. రానున్న నెల రోజుల్లో అందరికీ పంపిణీ చేసేలా చర్యలు తీసుకుంటుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతం

రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం పాఠశాలల బలోపేతం దిశగా అడుగు లు వేస్తున్నది. విద్యాభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. ఇప్పటికే అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నది. విద్యార్థులకు టాయిలెట్స్, నీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పిస్తున్నది. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన నాణ్యమైన విద్య అందిస్తున్నాం. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి.

– ఏ అమరేంద్ర సాగర్, ఉపాధ్యాయుడు, ఎంపీహెచ్ఎస్, చిన్నరేవల్లి, పీఆర్‌టియూ జిల్లా సెక్రెటరీ

ప్రకృతి ఆరాధన విశేష ఆరోగ్య ఫలం..

ఆంజనేయస్వామి ఆలయంలో హరితహారం..

ఆలయ ఆవరణలో మొక్కలు నాటుతున్న భక్తులు

బిజినేపల్లి,జూన్ 30 ప్రభాతవార్త : కాలానుగుణంగా ప్రకృతిని ఆరాధించడం, పూజించడంతో భక్తులకు విశేష పట్ల పుణ్యఫలితం లభిస్తుందని పాలెం అభయ ఆంజనేస్వామి ఆలయ ప్రధాన అర్చకులు వెల్దండ సురేష్‌శర్మ అన్నారు. పాలెం వ్యవసాయ పరిశోధన స్థానముందు వెలిసిన శ్రీ అభయ ఆంజనేయస్వామి ఆలయంలో హరితహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు కన్నా రెడ్డి రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో భక్తులచే మొక్కలు శాస్త్రోక్తంగా నాటారు. దేవత మొక్కలైన బిల్వము, సత్యనారాయణ మొక్కలు, అరటి, మేడి, పనస, తమల ప్రతము, మందార, గన్నేరు, తులసి, మేడి, తమల పత్రము, మందార మొక్కలతో పాటు గులాబీ కరివేపాకు విత్తనాలను వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు ఆలయ ప్రాంగణంలోని తోటలో నాటారు. వృక్షాలకు జలాభిషేక పూజలు, సుగంధ ద్రవ్య ఫలరస, విభూతి అభిషేక పూజలు హనుమాన్ గురుస్వామి వెలుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో భక్తులచే నిర్వహించారు. ప్రకృతిని ఆరాధిస్తే విశేష పుణ్యఫలం ఆరోగ్యం ప్రాప్తిస్తుందన్నారు. మొదటగా స్వయంగా జిల్లెడు చెట్టుకు వెలిసిన ఆర్క గణపతికి పంచామృత, జల, విభూతి, సుగంధ ద్రవ్య, గరకలతో భక్తులచే అభిషేక పూజలు చేశారు. బిల్వవృక్షం కింద పరమశివుడు నందీశ్వరస్వామికి అభిషేకాలు చేశారు. వచ్చిన భక్తులచే సామూహికంగా జలాభిషేక పూజలు, ప్రదక్షిణలు నిర్వహించారు. ఒక్కొక్క దేవత వృక్షాలను పూజించడం, వృక్షాల ద్వారా వెలువడే ఆక్సిజన్‌ను స్వీకరించడం ఆరోగ్యప్రదాయమని అన్నారు. ప్రతి ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విశేషంగా పూజలు, ప్రదక్షిణలు నిర్వహిస్తారని తెలిపారు. స్వామివారికి, వృక్షాలకు నివేదించిన ప్రత్యేక నైవేద్యాలను భక్తులకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు కె. రామచంద్రారెడ్డి, అర్చకులు విఠల్, వినయ్, వెలుగు లక్ష్మణ్, జైగౌడ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సోమప్రగతిగౌడ్, విశ్వకర్మ మహిళా కమిటి జిల్లా సభ్యులు సుధారాణి, ప్రసాద ధాత బొందలపల్లి శివమ్మ, జ్యోతి, పోలీస్ శ్యాంసుందర్, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రైతన్న సంక్షేమం కోసమే సహకార సంఘాలు...

- రైతు భరోసపై రైతులకు అవగాహన

సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు

వెల్దండ, జూన్ 30 ప్రభాతవార్త: రైతన్నల సంక్షేమం, అభివృద్ధి కోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు నిరంతరం పనిచేస్తున్నాయని డీసీఓ రఘునందన రావు, చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావులు అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో ఆదివారం చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు అధ్యక్షతన రైతు భరోస పథకంపై రైతుల సలహాలు, సూచనలు తీసుకునేందుకు ప్రత్యేక మహాజన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం 10 నుంచి 15 ఎకరాల లోపు రైతులకు రైతు భరోసా కల్పించాలని మెజార్టీ రైతులు పేర్కొన్నారు.సరైన సమయంలో రైతు భరోసా నిధులు విడుదల చేసి ప్రభుత్వం రైతులకు అండగా నిలువాలన్నారు. రైతుల నుంచి తీసుకున్న సలహాలు, సూచనలను ఓ నివేదిక రూపంలో ప్రభుత్వానికి అందిస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడ్, శేఖర్ ముదిరాజ్, రాఘవేందర్‌రెడ్డి, నరేష్, జంగయ్య,గండయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, నాయకులు పర్వత్‌రెడ్డి, వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, మధుసూదన్‌రెడ్డి, కొండల్‌యాదవ్, ముదిగొండ రమేష్, కృష్ణయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణకు నేను సైతం..

అలంపూర్ నుంచి హైదరాబాద్‌కు పాదయాత్ర

జడ్చర్లలో మొక్కలు నాటిన స్నేక్ సొసైటీ కో ఆర్డినేటర్ కృష్ణసాగర్

మొక్కలు నాటి నీళ్లు పోస్తున్న కృష్ణసాగర్, స్థానిక నాయకులు

జడ్చర్ల,జూన్30 ప్రభాతవార్త : పర్యావరణ పరిరక్షణకు నేను సైతం అంటూ నడుం బిగించాడు పర్యావరణ ప్రేమికుడు, పరిరక్షకుడు స్నేక్ సొసైటీ కో ఆర్డినేటర్ కృష్ణసాగర్. ఇందులో అలంపూర్ నుంచి హైదరాబాద్‌కు 230 కి.మీల పాదయాత్రను ప్రారంభించాడు. ఇందు లో భాగంగా ఆదివారం జడ్చర్లకు చేరుకున్న కృష్ణాసాగర్‌కు స్థానికులు ఘనస్వాగతం పలికారు. స్థానిక అయయప్పస్వామి ఆలయంతో పాటు జడ్చర్ల తహసిల్దార్ కార్యాలయం డా.బిఆర్ డిగ్రీ కళాశాలలో పలు ప్రాంతాల్లో మొక్కలు నాటి నీళ్లు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. వృక్షాలు అంటేనే వర్షం కురుస్తుందని ఈ విషయాన్ని చిన్న పిల్లలకు సైతం వివరించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరూ పాదయాత్రలో భాగస్వాములై తమవంతుగా మొక్కలు నాటాలని కోరారు. డా. బిఆర్ డిగ్రీ ప్రభుత్వ కళాశాలలో బొటానికల్ గార్డెన్ సమన్వయకర్త సదాశివయ్య కృష్ణసాగర్‌కు స్వాగతం పలికి మొక్క నాటారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్, స్థానిక నాయకులు బాదేపల్లి రంజిత్‌బాబు, సర్పంచ్‌ల సంఘం మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, దాచేపల్లి చంద్రయ్య, రఘు, అమర్నాథ్‌రెడ్డి, విజయ్, దేవేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సౌత్‌గ్లాస్ పరిశ్రమ కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలి

బాలనగర్ వైస్ ఎంపిపి వెంకటాచారి డిమాండ్.. బాలానగర్ మండలంలోని పరిశ్రమలలో అధికారులు తనిఖీలు చేపట్టాలని విజ్ఞప్తి

బాలానగర్,జూన్ 30 ప్రభాతవార్త : బూర్గుల పరిధిలోని సౌత్ గ్లాస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో జరిగిన ఘోర ప్రమాదంలో కార్మికులను ప్రభుత్వం తరపున ఆదుకోవాల్సి న అవసరం ఉందని బాలానగర్ వైస్ ఎంపిపి వెంకటచారి డిమాండ్ చేశారు. సౌత్‌గ్లాస్ పరిశ్రమలో రియాక్టర్ పేలి ఐదుమంది కార్మికులు దుర్మరణం పాలైన సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన కార్మికుల కుటుంబాలను పరిశ్రమ యాజమాన్యం ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. జరిగిన సంఘటన ఎంతో విషాదకరమని కార్మికుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని అన్నారు. పరిశ్రమలో కార్మికుల భద్రత సౌకర్యాలు తదితర కార్మిక సంక్షేమం విషయాలు పరిశ్రమల యాజమాన్యాలు పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ సంఘటనలో తప్పు ఎవరిదైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అమాయకులైన వలస కార్మికుల ప్రాణాలకు పరిశ్రమల్లో భద్రత కరువైందని విచారం వ్యక్తం చేశారు. సంఘటనపై సమగ్ర విచారణ జరపాలని, అలాగే బాలానగర్ మండలంలో ఉన్న అన్నిపరిశ్రమలలో సంబంధిత అధికారులు తనిఖీలు చేపట్టి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. పరిశ్రమల్లో వలస కార్మికుల బతుకులు ఛిద్రం అవుతున్నాయని వెంకటాచారి ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రమాద బాధితుడికి ఆర్థిక సాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు

కల్వకుర్తిటౌన్,జూన్ 30 ప్రభాతవార్త: కల్వకుర్తి మున్సిపాలిటీలో కార్మికుడిగా పనిచేస్తున్న దాసర్ల వెంకటయ్య వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు బాధితుడిని పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు కుడుముల చంద్రకాంత్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య బాధితులకు, ప్రమాద బాధితులకు మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహాయ సహకారాలు అందించడానికి ఎల్లప్పుడు ముందుంటారని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి హరీష్‌రావును కలిసిన ఉప్పల వెంకటేష్

కల్వకుర్తి, జూన్ 30 ప్రభాతవార్త: మాజీ మంత్రి, ట్రబుల్ షూటర్ తన్నీరు హరీష్‌రావును ఆదివారం ఆయన నివాసంలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్ మన్ ఉప్పల వెంకటేష్ మరా ్యద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గానికి సంబంధించిన పలు తాజా రాజకీయ అంశాలపై హరీష్‌రావుతో ఉప్పల వెంకటేష్ చర్చించారు. అనంతరం తన్నీరు హరీష్‌రావును శాలువాలతో ఘనంగా సన్మానించారు. హరీష్‌రావును కలిసిన వారిలో ఎంపీపీ శ్రీశైలంగౌడ్, నాయకులు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, నరేష్‌గౌడ్, ప్రశాంత్, కోటేష్, బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావుతో ఉప్పల వెంకటేష్

బండ్లగూడలో భగ్గుమన్న రాజకీయ విభేదాలు

- ఎమ్మెల్యే ముందే తాజా, మాజీ మేయర్ల అనుచరుల ఘర్షణ
- భౌతిక దాడులు చేసుకున్న ఇరు వర్గాలు
- తమపై దాడి చేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఇద్దరు కార్పొరేటర్లు
- తమపై దాడి చేసి ఫిర్యాదు చేశారంటున్న బిఆర్ఎస్ కార్యకర్తలు

నార్సింగి, జూన్ 30 ప్రభాతవార్త :

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ పరిధిలో వన మహోత్సవం కార్యక్రమం సాక్షిగా తాజా, మాజీ మేయర్ల అనుచరుల మధ్య ఘర్షణ జరిగింది. ఫోటోలకు అడ్డు పడుతున్నారంటూ మేయర్ లతాగౌడ్ అనుచరులు మాజీ మేయర్ మహేందర్‌గౌడ్ అనుచరులను పక్కకు జరుగాలని సూచించారు.ఇది కాస్త మాటా మాట పెరిగి పెద్దదిగామారి ఇరువురి అనుచరులు ఒకరిపై మరొకరు పిడిగుద్దులు గుద్దుకున్నారు. మాజీ మేయర్ అనుచరుడైన హరీష్‌గౌడ్‌కు, కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డిలకు స్వల్పంగా గాయాలయ్యాయి. మరో దళిత కార్పొరేటర్ తలారి చంద్ర శేఖర్ షర్ట్ చిరిగిపోయింది. ఈ తతంగమంతా ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సమక్షంలోనే జరిగింది. పరిస్థితి చేయి దాటిపోతుందని గమనించిన పోలీసులు రంగంలోకి దిగి ఇరు వర్గాలను చెదరగొట్టి, పరిస్థితిని అదుపులోకి తీసుకు వచ్చారు. అనంతరం కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డిలు తమపై దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాపైనే మేయర్ లతాప్రేమ్‌గౌడ్ అనుచరులు దాడులుచేసి, రక్తం కారేలా కొట్టి మాపైనే పోలీసులకు ఫిర్యాదు చేశారని బిఆర్ఎస్ నాయకుడు హరీష్‌గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది పార్టీల మధ్య గొడవ కాదని, వ్యక్తిగతంగా నన్ను టార్గెట్ చేసుకొని దాడిచేశారన్నారు. అన్యాయాన్ని ప్రశ్నిస్తే దాడులు చేస్తారా? గతంలో చంపుతామని బెదిరించారని, ఇప్పుడు దాడిచేసి గాయపరిచారన్నారు. ఇలాంటి దాడులకు భయపడేది లేదని, అక్రమాలను వెలికి తీయడం ఆపేది లేదని, ప్రభుత్వ భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించేంత వరకు నిద్రపోయేది లేదని స్పష్టం చేశారు. అకారణంగా నన్ను గాయపరిచారని, వీరితో నాకు ప్రాణహాని ఉందని, నాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ రాజేంద్ర నగర్ పోలీసులకు ఫిర్యాదుచేశానని వివరించారు. పోలీసుల ముందే నీ అంతు చూస్తామని, తుకడలు తుకుడలు చేస్తామని హెచ్చరిస్తున్నారని తెలిపారు. అనంతరం కార్పొరేటర్లు చంద్రశేఖర్, శ్రీనాథ్‌రెడ్డిలు మాట్లాడుతూ అవిశ్వాసం సమయంలో మహేందర్‌గౌడ్‌కు కాకుండా లతాగౌడ్‌కు మద్దతు తెలుపడంవల్లే మాపై కక్షకట్టి ఇలా భౌతిక దాడులు చేశారని ఆరోపించారు. మాపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాజేంద్రనగర్ పోలీసులకు ఫిర్యాదు చేశామని వివరించారు.

నాపట్ల దురుసుగా ప్రవర్తించారు : మేయర్ లతాగౌడ్

వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో నా పట్ల మాజీ మేయర్ మహేందర్ గౌడ్ అనుచరులు దురుసుగా ప్రవర్తించారని బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ మేయర్ లతా ప్రేమ్‌గౌడ్ పేర్కొన్నారు. దీన్ని గమనించిన తోటి కార్పొరేటర్లు ఇదేమిటని ప్రశ్నిస్తుండగానే వారిపై మాజీ మేయర్ అనుచరులు ఒక్కసారిగా దాడి చేసి, గాయపరిచారన్నారు.

అవిశ్వాసం సమయంలో మద్దతు తెలుపలేదన్న కక్షతోనే ఈ రోజు మా కార్పొరేటర్లపై భౌతిక దాడులకు తెగబడ్డారని ఆరోపించారు. కార్పొరేటర్లపై దాడికి పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరామన్నారు. మహేందర్ గౌడ్ మేయర్‌గా ఉన్నప్పుడు ఒక్కసారి కూడా మేము ఇలా చిల్లర దాడులు చేయలేదని లతాగౌడ్ పేర్కొన్నారు.

శంకర్‌యాదవ్ మృతి కార్మిక లోకానికి తీరని లోటు

సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్త:

బోయిన్‌పల్లి ్ల, మోండా మారె ్కట్‌లకు అధ్యక్షులు గా తలసాని శంకర్‌యాదవ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఎంతో కృషిచేశారని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. తలసాని శంకర్‌యాదవ్ జ్ఞాపకార్థం ఆది వారం బోయిన్‌పల్లి మారె ్కట్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్‌యాదవ్ చిత్రపటం వద్ద పలువురు నేతలు నివాళులర్పించారు. అనంతరం తలసాని మాట్లాడుతూ మారె ్కట్‌లోని వర్తకులకు, కార్మిక లకు ఎలాంటి సమస్యలు వచ్చినా శంకర్‌యాదవ్ అండగా ఉండి పరిష్కారానికి కృషి చేసేవారని అన్నారు.

ఆయన మృతి కార్మిక లోకానికి తీరనని లోటు ఏర్పడిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ వెజ్‌టేబుల్ కమీషన్ ఏజెన్ ్స అసోసియేషన్ ్స అధ్యక్షుడు సోమ దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్, శ్రీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.చంద్రారెడ్డి, కోశాధికారి టి.క్రిష్ణ, డిసిఎం యూనియన్ అధ్యక్షుడు ఇరుముల్ల మల్లేశ్, ప్రధాన కార్యదర్శి నరి ్సంహా, నాయకులు జనార్ధన్, బీరయ్య, బోయిన్‌పల్లి మారె ్కట్ మాజీ డైరెక్టర్లు గిరిధర్, సిహెచ్.బాలమల్లు, బిఆర్ఎస్ నాయకులు గజ్జెల నాగేశ్, నరి ్సంగ్ యాదవ్, మహేశ్‌యాదవ్, ధర్మేందర్‌యాదవ్, స్కైలాబ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కొలువులు తగ్గాయ్.. కోతలు పెరిగాయ్..

నగరంలోని ఐటీ ఉద్యోగుల్లో గుబులు

హైదరాబాద్, జూన్ 30, ప్రభాతవార్త

ఐటీ సంస్థల్లో ఉద్యోగాల కోతలు గుబులురేపుతోంది. కోవిడ్ సమయంలో ఐటీ సేవలకు డిమాండ్ పెరగడంతో పెద్ద సంఖ్యలో ఉద్యోగులను నియమించుకున్నాయి. భారీ ప్యాకేజీలను ఆఫర్ చేశాయి. దాదాపు రెండేళ్ల పాటు ఐటీబూమ్ నడిచింది. ఇప్పుడు పరిస్థితులు అంత ఆశాజనకంగా లేవు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా అమెరికా,యూరోప్‌లో ఆర్థిక మందగమన భయాలతో ఐటీ సంస్థలు ఉద్యోగాల్లో కోతలు పెడుతున్నాయి. ఈ పరిణామాలు నగరంలోని ఐటీ ఉద్యోగులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

ఐటీ ఉద్యోగాల్లోనూ పలురకాల నియామకాలు ఉన్నాయి. నేరుగా కంపెనీ పేరోల్స్‌పై పనిచేస్తున్న ఉద్యోగులు కొందరైతే కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నిర్ణీత ప్రాజెక్ట్ కోసం పనిచేసేవారు మరికొందరు. లేఆఫ్‌ప్రభావం ఎక్కువగా కాంట్రాక్ట్ ఐటీ ఉద్యోగులపై ఉంది. కొత్త ప్రాజెక్ట్‌లు తగ్గిపోవడంతో వీరి కొలువులు ఊడుతున్నాయి. అయితే ఈ ప్రభావం ఇంకా హైదరాబాద్‌లో లేదని.. ఉద్యోగాలు కోల్పోయిన దాఖలాలు ఇప్పటివరకు కన్పించలేదని ఒక ఐటీ సంస్థలో పేరోల్ విభాగంలో పనిచేసే ప్రతినిధితో అన్నారు.బహుళజాతి సంస్థలైన మైక్రోసాఫ్ట్, మెటా, అమెజాన్, గూగుల్, దేశీయ సంస్థలు విప్రో, స్విగ్గీ తదితర కంపెనీలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా వీరి కున్న కార్యాలయాల్లో 5శాతం దాకా ఉద్యోగులను ఇంటికి పంపిస్తున్నాయి. ఈ సంస్థలకు అమెరికా బయట ఎక్కువ మంది ఉద్యోగులు పనిచేస్తున్నది హైదరాబాద్‌లోనే కావడంతో సహజంగానే కోతల ప్రభావం ఉంటుందని కలవరడపతున్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికం వరకు నియామకాల్లో వృద్ధి కన్పించినా.. ఆ తర్వాత క్రమంగా కంపెనీలు కొత్త నియామకాలను పూర్తిగా ఆపేశాయ్. ఉన్న ఉద్యోగులనే సర్దుబాటు చేస్తున్నాయి. వర్క్ ఫ్రంహోం క్రమంగా ఎత్తేస్తున్నాయి. ఓ కంపెనీ నచ్చి ఉద్యోగానికి సరే అన్నాను. కానీ వారు బెంగళూరులో పనిచేయాలంటున్నారు. దీంతో వదులుకున్నాను. బయట పరిస్థితులు చూస్తుంటే కొంత ఆందోళనగా ఉంది అని ఐటీ రంగంలోని ఉన్నత ఉద్యోగి శ్రీకాంత్ అన్నారు.

తాత్కాలికమే...

బుర్ర వెంకటేశ్వర్లు, ఐటీ ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్

అంతర్జాతీయంగా లేఆఫ్‌ల ప్రభావం మనమీద కన్పించినా అది తాత్కాలికమే దీర్ఘకాలికంగా ఇది మనకు మేలు చేస్తుంది. యూకే, యూఎస్‌లో రెండు ఉద్యోగాలుతీసేస్తే.. ఇక్కడ నాలుగు ఉద్యోగాలు వస్తాయి. కొత్తవారికి ఎక్కువ అవకాశాలు వస్తాయి. టాప్ లెవల్‌లో ఉండే ఉద్యోగుల వేతనాలు ఎక్కువ కాబట్టి వీరి ఉద్యోగాలు కొన్ని పోయే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం అక్కడ వచ్చింది కూడా సాఫ్ట్ క్రైసిస్ కాబట్టి మనపై ఎక్కువ ప్రభావం ఉండదు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో తెలంగాణకు భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయి. కొత్త ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. మారుతున్న టెక్నాలజీలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు.

జిహెచ్ఎంసిలో విలీనం కానున్న కంటోన్మెంట్

కంటోన్మెంట్,జూన్ 30 ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాన్నీ జిహెచ్ఎంసీలో విలీనం చేయాలని కొన్ని సంవత్సరాల నుంచి స్థానిక ప్రజలు ఒత్తిడి తెస్తున్నప్పటికి ఫలితం లభించలేదు. సికింద్రాబాద్ కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసీలో విలీనంచేస్తే పౌర ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. మిలటరీ, ఆర్మీ స్టేషన్లను మినహాయించి పౌర (సివిలియన్) ప్రాంతాలను జిహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రక్షణ శాఖ ఆమోదం తెలిపింది. ఈ అంశంపై సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గత మార్చి 5న రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన ప్రధాని మోదీని స్వాయంగా కలిసి బ్రిటీష్ కాలం నుంచి కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డు లంన్నింటీని రద్దు చేసి స్థానిక పురపాలక సంఘాలు పట్టణ మున్సిపాల్టీల్లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంత కుమారి, చీఫ్ సెక్రెటరీ దాన కిషోర్ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కంటోన్మెంట్‌ను జిహెచ్ఎంసీలో విలీనం చేయాలని సమావేశాలు జరిపారు. కంటోన్మె ్మెంట్‌లోని రక్షణశాఖ భూములు, బి-3 బంగ్లా స్థలాలు, లీజ్‌లు, గ్రాంట్‌లు, ఆస్తుల పై యాజమాన్యపు హక్కులు రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించేందుకు, అప్పులు, ఆస్తులపై జిహెచ్ఎంసీలో బదిలీ చేయబడుతాయి. నవిల్ ప్రాంతాలను ఫ్రీ ఓల్డ్ చేయాలని నిర్ణయించారు. కంటోన్మెంట్ బోర్డు పరిధిలో బి-2సివిల్ ఏరియా 2676 ఎకరాలు ఉన్నాయి. నోటిఫైడ్ సివిల్ ఏరియాలో 235 ఎకరాల స్థలాలు ఉన్నాయి. గతంలో సిఎం రేవంత్ రెడ్డి మల్కాజిగిరి ఎంపీగా ఉన్నప్పుడే కంటోన్మెంట్ సమస్యలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంది. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని పౌర ప్రాంతాలను జిహెచ్ఎంసీలో విలీనం చేసే ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని రక్షణ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ హేమంత్ యాదవ్ గత నెల 28న బోర్డు సిఈఓ మధుకర్ నాయక్‌కు ఉత్తర్వులు జారీ చేశారు.

కంటోనె ్మెంట్ బోర్డు కార్యాలయం

బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం : తలసాని

కంటోన్మెంట్, జూన్ 30 ప్రభాతవార్త:

ప్రతి ఏటా ఆషాడమాసంలో బల్కంపేట ఎల్లమ్మ కళా ్యణం, సికింద్రాబాద్ బోనాల ఉత ్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తామని, అందుకు ఆలయాల వద్ద భక్తులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్టీ శ్రేణులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. ఆదివారం మారేడ్‌పల్లిలోని తన నివాసంలో సనత్ నగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా అభివృద్ధి పనులుకుంటుపడ్డాయన్నారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై క్షేత్రస్థాయిలో పోరాడాలన్నారు. ఆషాడ మాసం అనంతరం పాదయాత్రకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలను లక్ష్మిబాల్‌రెడి ్డ, మహేశ్వరీ, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, బిఆర్ఎస్ నాయకులు అత్తేల్లి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, హన్మంత్ రావ్, వెంకటేశన్ రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బూత్‌స్థాయి నుంచి పార్టీ పటిష్టానికి కృషి చేయాలి: మంత్రి కిషన్‌రెడ్డి

పంజగుట్ట జూన్ 30 (ప్రభాతవార్త):

భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి పటిష్ట పరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బంజారాహిల్స్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పోలింగ్ బూత్ అధ్యక్షులు,కోర్డినేటర్‌ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నాయకులు ఎపుడూ అందుబాటులో ఉండాలన్నారు, బీజేపీ నాయకత్వం ప్రజా సేవే లక్ష్యంగా ముందుకు పోతుందన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ తరహాలోనే ముందుకు పోతుందని, త్వరలోనే ప్రజలు వాస్తవాలు గ్రహిస్తారన్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నిర్వహించిన మన్‌కీబాత్ కార్యక్రమంలో ఆయన స్థానిక నేతలతో కలసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అసెంబ్లీ బీజేపీ కన్వీనర్ గడ్డం వెంకటస్వామి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రాంచంద్రారెడ్డి, బీజేపీ నేతలు బంగారు శృతి, అమర్నాథ్, సుభాష్, గౌతమ్,రాఘవరెడ్డి,వినయ్, వీణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా...

హైదరాబాద్, జూన్ 30 ప్రభాతవార్త :

సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజక వర్గంలో బిజెపి గెలవడంలో అంబర్‌పేట్ నియోజక వర్గం కీలక పాత్రను పోషించిందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

అనంతరం బిజెపి నగర కార్యాలయంలో ఆదివారం జరిగిన అంబర్‌పేట అసెంబ్లీ నియోజకవర్గ సమావేశానికి కిషన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ అంబర్‌పేట అసెంబ్లీ నియోజక వర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని చెప్పారు. అదే విదంగా హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డా. ఎన్.గౌతమ్ రావు మాట్లాడుతూ బిజెపిని మరింత పటిష్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి కృష్ణ యాదవ్, బిజెపి నాయకులు ఆనంద్ గౌడ్, వీరెల్లి చంద్రశేఖర్, అజయ్‌కుమార్, శ్యామ్ రాజ్, రమేష్ యాదవ్, నందకిషోర్, కోర్పొరేటర్లు అమృత, ఉమారమేష్ యాద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ప్రభుత్వ స్థలంలో పక్కా నిర్మాణాలు..

- పట్టా స్థలం మాటున ప్రభుత్వ స్థలం కబ్జా
- 11 ఎకరాలలో అక్రమ నిర్మాణాలు
- నిర్మాణాల వెనుక ఓ అధికారి హస్తం
- గండిమైసమ్మ-దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం వెనుకాలే తతంగం

దుండిగల్, జూన్ 30 ప్రభాతవార్త:

పట్టా స్థలాల మాటున ప్రభుత్వ స్థలాలను కబిళిస్తున్నారు. పట్టపగలే ప్రభుత్వ స్థలంలో పక్కా నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రణాళిక బద్ధంగా, యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్న కబ్జాల పర్వం తహసీల్దార్ కార్యాలయం వెనకాలే కావడం గమనార్హం. పదుల సంఖ్యలో నిర్మాణాలు చోటు చేసుకుంటున్న, ఫిర్యాదులు వెల్లువెత్తిన అధికార యంత్రాంగం చర్యలు చేపట్టడం లేదు. ప్రభుత్వ స్థలం కబ్జాల వెనుక రెవెన్యూ కార్యాలయంలోని ఓ అధికారి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.తన కిందిస్థాయి సిబ్బందితో వసూళ్లకు పాల్పడుతూ నిర్మాణాలకు సహకరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వ స్థలంలో ఎటువంటి అడ్డంకి లేకుండా నిర్మాణాలు కొనసాగుతుంటే సదరు అధికారిపై వస్తున్న విమర్శలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. రూ. 100కోట్లకు పైగా విలువ చేసే 11 ఎకరాల ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న అక్రమాలలో రెవెన్యూ యంత్రాంగంతో పాటు రిజిస్ట్రేషన్, మున్సిపల్‌శాఖలు సైతం పాలుపంచుకుంటున్నాయి. వివరాల్లోకి వెళితే... మేడ్చల్‌జిల్లా, గండిమైసమ్మ-దుండిగల్ మండలం, దొమ్మరపోచంపల్లి పరిధి సర్వే నంబర్ 156లో 11.04 ఎకరాల ప్రభుత్వ స్థలం ఉంది. 1981లో కొందరూ రియల్టర్లు సర్వేనంబర్ 158,159,161లలోని పట్టా స్థలంతోపాటు సర్వే నంబర్ 156 ప్రభుత్వ స్థలం, సర్వేనంబర్ 160 పొరంబోకు స్థలంసైతం ప్లాట్లుగా మార్చి లేఅవుట్ చేశారు. నాటి నుండి క్రయ విక్రయాలు జరుగుతుండగా 2011లో విషయం రెవెన్యూ అధికారుల దృష్టికి వచ్చింది. దీంతో నాటి తహసీల్దార్ 22-ఎ ప్రకారం సర్వేనంబర్ 156లో 11.04 ప్రభుత్వ స్థలం, 160లో 4.03ఎకరాల పొరంబోకు స్థలం ఉందని రిజిస్ట్రేషన్‌లు నిలుపదల చేయాలని ఎస్ఆర్‌వోకు లేఖ ద్వారా కోరారు. దీంతో రిజిస్ట్రేషన్ శాఖ సర్వేనంబర్ 156,160లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేసి ప్రొహైబిటెడ్ లిస్టులో చేర్చడంతో రియల్టర్లు మరో పథకానికి తెరలేపారు. సర్వేనంబర్ 156,160లను తప్పించి కేవలం సర్వేనంబర్ 158,159,161లను చూపుతూ రిజిస్ట్రేషన్లు చేయడం మొదలుపెట్టారు. నేటి వరకు ఇదే తరహా రిజిస్ట్రేషన్లు కొనసాగుతున్నాయి.

రిజిస్ట్రేషన్లు పట్టా స్థలంలో.. నిర్మాణాలు ప్రభుత్వ స్థలంలో...

ఎలాగైనా ప్రభుత్వస్థలాన్ని కాజేయాలని భావించిన కొందరూ శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. తమ అసమాన చతురతతో పాటు అవినీతి అధికారుల సలహాలు, సూచనలతో వివిధ దారుల్లో ముందుకు వెళ్తూ కబ్జాల పర్వం కొనసాగిస్తున్నారు. సర్వేనంబర్ 156, 160లలో రిజిస్ట్రేషన్లు నిలిపివేయడంతో 158, 159, 161లను మాత్రమే పొందుపరిచి రిజిస్ట్రేషన్లు జరిపిస్తున్నారు. అవే నంబర్లతో టిఎస్‌బిపాస్‌లో ధరఖాస్తు చేసుకొని అనుమతులు పొందుతున్నారు. పట్టా స్థలంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగియడంతో మున్సిపల్ అనుమతులు పొందిన తరువాత నిర్మాణాలు మాత్రం సంపూర్ణంగా ప్రభుత్వ స్థలంలోనే చేపడుతున్నారు.

ఇప్పటికే మున్సిపల్ నుండి సుమారు 25మంది అనుమతులు పొంది ప్రభుత్వ స్థలంలో గ్రౌండ్ ప్లోర్ నుండి నాలుగు అంతస్తుల వరకు నిర్మాణాలను శరవేగంగా కొనసాగిస్తున్నారు.

రెవెన్యూ సర్వే ప్రకారం...

గతంలో సర్వేనంబర్ 156లోని ప్రభుత్వస్థలంలో నిర్మాణాలు జరుగుతున్నట్లు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు అందాయి. దీంతో పరిశీలించేందుకు వెళ్లిన అధికారులకు క్రయవిక్రయదారులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పట్టా స్థలం అని అధికారులతో వాదనకు దిగడంతో సదరు లేఅవుట్‌కు సంబంధించి సర్వే చేశారు. రెవెన్యూ సర్వేప్రకారం సర్వేనంబర్ 156లోని లేఅవుట్‌లోని ప్లాట్లు 27నుండి31, 51నుండి58, 61నుండి72, 82నుండి94, 97నుండి112, 117నుండి131, 134నుండి146, 153నుండి167, 169నుండి 190, 193నుండి203, 206నుండి213, 216 నుండి224 వరకు, సర్వేనంబర్ 160లో 1,2 115, 116, 148నుండి152, 225నుండి228 వరకు ఉన్నట్లుగా నిర్ధారించారు. ఈ ప్లాట్లు ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చేశారని ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని హెచ్చరికలు జారీ చేశారు.

సర్వేనంబర్ 156 ప్రభుత్వ స్థలంలో కొనసాగుతున్న వలు నిర్మాణాలు

అడ్డంకి లేకుండా అధికారి హస్తం.....

సర్వేనంబర్ 156 ప్రభుత్వ స్థలంలో నాటి రెవిన్యూ అధికారులు కఠినంగా హెచ్చరికలు జారీ చేయడంతోపాటు నిర్దాక్షిణ్యంగా నేలమట్టం చేస్తామని పేర్కొనడంతో నిర్మాణాలు చేపట్టేందుకు ఎవరు సాహసించలేదు. అయితే ఇటీవలకాలంలో కొందరు అధికారులు తమ చేతివాటాన్ని ప్రదర్శిస్తూ నిర్మాణ దారులకు సలహాలు ఇస్తూ నిర్మాణాలకు సహకరిస్తున్నారు. ప్రభుత్వస్థలంలో జోరుగా జరుగుతున్న నిర్మాణాలవెనుక రెవెన్యూ కార్యాలయంలోని కీలక ఉద్యోగి కీలకంగా వ్యవహరిస్తున్నారు. కూర్చున్న చోటనే సెటిల్‌మెంట్లు చేయడం ఆయన వెన్నతో పెట్టిన విద్య.అవినీతికి నిలువెత్తు నిదర్శనంగా ఉండే కిందిస్థాయి సిబ్బంది ఒకరిని ఆయనకు బంటుగా మార్చుకొని ఒక్కొ నిర్మాణం నుండి రూ. 3 లక్షల నుండి రూ.5 లక్షల వరకు వసూళ్లచేస్తున్నట్లు స్థానికం గా తెలుస్తుంది. దీంతోనే ఎటు వంటి చర్యలు లేకుండా ప్రభుత్వస్థలంలో గ్రౌండ్ ప్లోర్ మొదలుకొని నాలుగు అంతస్తులవరకు నిర్మాణాలు కొనసాగుతున్నట్లు పలువురు అభిప్రాయ పడుతున్నారు.

నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాము

తహసీల్దార్ సయ్యద్ మతీన్

సర్వేనంబర్ 156 ప్రభుత్వ స్థలంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, విమర్శలపై ప్రభాతవార్త ప్రతినిధి తహసీల్దార్ సయ్యద్ మతీన్ దృష్టి తీసుకెళ్లగా ఈవిధంగా స్పందించారు. సర్వేనంబర్ 156లోని ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలపై తన దృష్టికి వచ్చిందన్నారు. సర్వేనంబర్ 158, 159,160లను పొందువరిచి రిజిస్ట్రేషన్లు చేసుకోవడంతో సదరు దృవపత్రాలనుచూపి ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నట్లు గమనించాం. గతంలో నిర్వహించిన సర్వేఆధారంగా పూర్తిస్థాయిలో పరిశీలిస్తాం. ప్రభుత్వ స్థలం పరిధి జారీ చేసిన అనుమతులను రద్దు చేయాలని మున్సిపల్ అధికారులకు లేఖ పంపుతాము. అక్రమ నిర్మాణాలపై తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము. అదే విధంగా మా సిబ్బంది ఎటువంటి అవకతవకలకు పాల్పడినట్లు రుజువైతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

గోల్కొండ బోనాలకు రావాలంటూ గవర్నర్‌కు ఆహ్వానం

గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి ఆహ్వానిస్తున్న భగవంత్‌రావు

మెహిదీపట్నం, జూన్ 30, ప్రభాతవార్త :

ఈనెల 7న గోల్కొండ బోనాల ఉత్సవాలు ప్రారంభం అవుతుండడంతో బోనాల ఉత్సవాల మొదటి పూజకు రావాలంటూ రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్‌కు భాగ్యనగర్ బోనాల ఉత్సవాల కమిటీ, గోల్కొండ దేవాలయ ప్రొఫెషనల్ వర్కర్స్ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల సమితి అధ్యక్షులు భగవంత్‌రావు గవర్నర్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఆహ్వానించిన వారిలో రాహుల్ స్వాగత్, రాజు, సాయిబాబచారి, బాబురావు, యాదగిరి చారి, వీరుసింగ్‌లు ఉన్నారు.

మీర్‌పేట్ పిఎస్ పరిధిలో సెక్టార్ ఇన్‌ఛార్జిల నియామకం

సరూర్‌నగర్, జూన్ 30 ప్రభాతవార్త:

మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని సెక్టార్లకు ఇంఛార్జిలుగా ఎస్ఐలను నియమించినట్లు ఇన్స్‌పెక్టర్ నాగరాజు తెలిపారు. ధాతునగర్, లెనిన్‌నగర్ సెక్టార్‌కు ఎస్ఐ కె.సుధాకర్, నందనగం, గాయత్రీనగర్ సెక్టార్‌కు రాజశేఖర్, అల్మాస్‌గూడ, టీచర్స్ కాలనీ సెక్టార్‌కు జి.శ్రీనివాస్‌రెడ్డి, గుర్రంగూడ సెక్టార్‌కు ఎ.రాజు, బడంగ్‌పేట్ సెక్టార్‌కు డి.రాంబాబులను నియమించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆయా సెక్టార్ల పరిధి కిందకు వచ్చే ప్రాంతాల్లోని ప్రజలు శాంతి భద్రతల విషయంలో గానీ ఇతర సమస్యలపై వారిని సంప్రదించవచ్చని ఆయన సూచించారు. పిఎస్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదు : కౌన్సిలర్

దుండిగల్, జూన్ 30 ప్రభాతవార్త:

ఆధారాలు లేకుండా అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని కౌన్సిలర్ శంకర్‌నాయక్ పేర్కొన్నారు. ఇంటి స్థలం ఆక్రమించారంటూ